


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

04 మే,2025 ఆదివారం పేజిలు:5

www.epaper.navabhoomi.in


# రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో తెలంగాణకు ఏం సాధించారు

■ హరీష్‌రావు ప్రశ్నల వర్షం



హైదరాబాద్-నవభూమి ప్రతినిధి, మే 3: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ(శనివారం) ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా %వీ+చీ=జు+ూ% (నరేగా) పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

పత్తి కొనుగోళ్లలో భారీ కుంభకోణం:పెద్ది సుదర్శన్ రెడ్డి

పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం కీలక ప్రకటన



హైదరాబాద్-నవభూమి ప్రతినిధి, మే 3: పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇవాళ(శనివారం) సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ - 2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.

# అందగత్తెలు వచ్చేస్తున్నారు!



హైదరాబాద్-నవభూమిబ్యూరో: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల సుందరీ మణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కెనడా నుంచి శనివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మిస్ కెనడా క్యాథరన్ మోరిసన్‌కు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు ఘనస్వాగతం పలికారు. యువతులు సంప్రదాయ నృత్యాలు చేస్తుండగా.. తెలంగాణ సంప్రదాయం ప్రకారం హారతి పట్టి, నుదుటన బొట్టుపెట్టి, మెడలో పూలమాల వేసి ఆమెను ఆహ్వానించారు. అనంతరం ఆమెను ఆతిథ్యం ఇచ్చే హోటల్‌కు తీసుకువెళ్లారు. ఇప్పటికే మిస్‌వరల్డ్ సంస్థ సీఈవో, ఛైర్సర్సన్ మిస్ జూలియా ఎవెలిన్ మోర్లీ, మిస్‌వరల్డ్ ప్రతినిధి మిస్ క్రెరి హైదరాబాద్ చేరుకోగా.. ఆది, సోమవారాల్లో 120 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు రానున్నారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు, సాంకేతికత, నిపుణులైన వైద్యులు, ఉన్నత ప్రమాణాలతో వైద్య చికిత్సలను అందిస్తూ గుర్తింపు పొందిన తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# శిల్ప లేఔట్ ఫ్లైఓవర్ పనుల పరిశీలన

■ మల్కం చెరువులోకి వరద నీటికి అడ్డుకట్ట

■ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్



శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 3: శిల్ప లేఔట్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర?డే హేమంత్ సహదేవరావ్ శనివారం పరిశీలించారు. గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు జరుగుతున్న ఫేజ్-2 శిల్పా లేఔట్ ఫ్లైఓవర్ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను గ్రేటర్ కమిషనర్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్వీస్ రోడ్డు పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు కమిషనర్ కు తెలియజేశారు. హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా ఖాజాగూడ జంక్షన్‌లోని ప్రతిపాదిత ఫ్లైఓవర్, అండర్‌పాస్ స్థలాన్ని కూడా కమిషనర్ సందర్శించారు. మల్కం చెరువు వద్ద పారిశుద్ధ్య సమస్య, వీధి కుక్కల బెడద గురించి వాకర్లు ఫిర్యాదు చేశారు. ప్రతిస్పందించిన కమిషనర్ సమస్యలను పరిష్కరించాలని, ప్రజల భద్రత, సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. చెరువులోకి వర్షపు నీరు ఎలా వస్తుందో ఆయన ఆరా తీశారు. దుర్గం చెరువు, సమీప నివాస ప్రాంతాల నుండి నీరు వస్తున్నట్లు అధికారులు వివరించారు. మల్కం చెరువులోకి వర్షపు నీరు రాకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, జోనల్ ఎస్ఈ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్కాములు చేసిన వారిని వదలం

## మంత్రి సీతక్క మాస్ వార్నింగ్



హైదరాబాద్-నవభూమి ప్రతినిధి, మే 3: గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శనివారం) కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినూత్నంగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని టీపీసీసీ మాజీ చీఫ్ వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏకైక ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా హాజరుకావాలని హనుమంతురావు కోరారు

# కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్నది సాధించవచ్చు

## మదర్స్ ల్యాప్ విద్యార్థులను సన్మానించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి మే 03(నవభూమి ప్రతినిధి):** విలువైన సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే మీరు అనుకున్నది సాధించవచ్చని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా శనివారం విద్యార్థులను ఎస్పీ రావుల గిరిధర్ సన్మానించి అభినందించారు. ఈ పాఠశాలకు చెందిన కే.సింధుశ్రీ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు.14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద లాంటి మహాత్ములను ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాప్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ పాల్గొన్నారు

# ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్‌సిని విడుదల చేయాలి: మంత్రి జూపల్లిని కలిసిన, టీఎస్ యుటిఎఫ్ నాయకుల



**వీపనగండ్ల మే 4 నవభూమి-** ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న డిఏలు, పిఆర్సిని విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యటకశాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావును టీఎస్ యుటిఎఫ్ నాయకులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు డి కృష్ణయ్య రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ,, ఇటీవలే పదవి విరమణ పొందిన రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఆయన ఇంట్లో శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ బృందం ఆయనను కల్సి పలు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు చర్చించమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి వెంటనే ప్రకటించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య జిల్లా నాయకులు శ్రీనివాసులు గౌడ్ ,చిరంజీవి, ఆర్ .రామన్ గౌడ్ జి.కృష్ణ, జిత్తేందర్,లక్ష్మణ్ గౌడ్,చిన్నస్వామి పాల్గొన్నారు

# అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుంది

- రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి
- అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రంలో గడిచిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు







**వనపర్తి మే 03(నవభూమి ప్రతినిధి):** చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి తడిసిన వరి ధాన్యమును పరిశీలించిన అదనపు కలెక్టర్ వ్యవసాయ మార్కెట్, పౌరసరఫరాల శాఖ అధికారులకు తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలిఅకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం రాత్రి ఆకస్మికంగా కురిసిన వర్షానికి చిట్యాల మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తడిచిపోయింది. శనివారం ఉదయం అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి తడిసిన వరి ధాన్యమును పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్, పౌరసరఫరాల శాఖ అధికారులకు తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రంలో గడిచిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్ లు అందజేయాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు.

# ప్రజలారా ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండి

- జెడ్‌పిహెచ్‌ఎస్ మొద్దుల గూడెం హెచ్. ఎం.సత్యనారాయణ చారి





**మహబూబాబాద్ టౌన్ మే 03, నవభూమి ప్రతినిధి:** ప్రజలారా ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొద్దుల గూడెం ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని సామాజిక వర్గాల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పిస్తున్న ఏకైక సంస్థలని ఆయన వివరించారు. ఉచిత మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్, శనివారం ప్రత్యేక కార్యక్రమాలు, క్రీడా మైదానం, స్కాలర్షిప్‌లు, ఉచిత వైద్య పరీక్షలు, ఐరన్ మాత్రల పంపిణీ, డ్రాయింగ్ బోధన, భాషలపై ప్రత్యేక దృష్టి, డిజిటల్ ప్యానల్ ద్వారా బోధన, బాలికలకు కరాటే శిక్షణ, పోటీ పరీక్షల శిక్షణ, క్షేత్ర పర్యటనల ద్వారా బోధన వంటి అనేక సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. 563 మార్కులతో కె. వేదావ్యాస్, బి. కళ్యాణి, 559 మార్కులతో బి. మాధురి, 555 మార్కులతో బి. విశాల్‌తో పాటు ఇతర విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నారని, ఇది ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకుని పిల్లలను ఇక్కడ చేర్పించి భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, సలీమ్, విష్ణు, రమేష్, వెంకన్న, సునీల్, కావ్య, వీరేందర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**దమ్మపేట మే 3 నవభూమి:** ఈనెల 25,26 న జరగనున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘ జాతీయ కమిటీ కన్వీనర్ కచ్చేల రంగారెడ్డి, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. దమ్మపేట మండలం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభ విజయవంతం పై ఆహ్వాన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ కన్వీనర్ కెచ్చేల రంగారెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు మాట్లాడుతూ.జాతీయ మార్కెటింగ్ విధానాలది పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని, సామాన్య ప్రజలకు ఏది అందుబాటులో లేదని, రాష్ట్ర వ్యవసాయ రంగానికి తీరని లోటు అని రాష్ట్ర వ్యవసాయ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన వేతనం చెల్లించకపోవడం వలన ఇతర రాష్ట్రాలకు వెళ్లి వెట్టి చాకిరి చేసే పరిస్థితి నెలకొంది అని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాలకు వెళ్లి వలస పని విధానాన్ని అరికట్టి రాష్ట్రంలోనే వ్యవసాయ కూలీలకు సరైన కూలి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు వలస పనులకు వెళ్లి 700 మంది కూలీలు చని పోవటం జరిగింది. ఇంటి యజమాని చనిపోవడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు.

# ప్రజలకు అండగా ఉండాలని భూ భారతి చట్టం తీసుకువచ్చాం

- భూ భారతి చట్టం - 2025 పై పానగల్ మండలంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు
- రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు
- ధరణిలో వచ్చిన ఇబ్బందులు, ప్రజలకు అండగా ఉండాలి
- విరాసత్‌లో జరిగిన తప్పులను సరి చేసుకోవచ్చు
- ఇందిరమ్మ కమిటీలు నిజాయితీగా అత్యంత పేదవారినే గుర్తించి అర్హులైన వారు పేర్లు సిఫారసు చేయాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి
















**వనపర్తి మే 03(నవభూమి ప్రతినిధి):** గతంలో ఉన్న భూ చట్టాలను మార్చేసి కొంత మంది స్వార్థం కోసం గత పాలకులు ధరణి అనే మాయదారి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి లో ఉన్న లోపాలను సరిదిద్ది ఇబ్బంది పడుతున్న ప్రజలకు న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందనీ రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గతంలో తాత ముత్తాతల నుంచి వచ్చు భూములు, కష్టపడి కొనుకున్న భూములు, ప్రభుత్వం ద్వారా పేదలకు ఉచితంగా ఇచ్చిన పోరంబోకు భూములు, విలువైన ప్రభుత్వ భూములు మాయదారి ధరణి చట్టం వల్ల అన్యాక్రాంతం అయ్యాయని మంత్రి అన్నారు. భూ భారతి చట్టం – 2025 పై పానగల్ మండలంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒకప్పుడు ఉన్న భూ చట్టంలో పహాని ఉండేదని అందులో భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఉండేదని, కానీ ధరణి వచ్చాక పాస్ పుస్తకంలో కేవలం భూ యజమాని పేరు తప్ప ఖాస్తుకు సంబంధించిన సమాచారం లేదని అందువల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. చివరకు అన్నదమ్ముల మధ్య భూ వివాదాలు ఏర్పడి హత్యలు చేసేదాక వెళ్లిందన్నారు. ఫిర్యాదులు చేద్దామంటే ధోరణిలో అవకాశాలు లేవన్నారు. అందువల్ల ధరణిలో వచ్చిన ఇబ్బందులు, ప్రజలకు అండగా ఉండాలని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. విరాసత్ లో జరిగిన తప్పులను సరి చేసుకోవడం, జరిగిన తప్పులకు అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతిలో కల్పించడం జరిగిందన్నారు. రైతు తహసీల్దారుకు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ 30 రోజుల్లో పరిష్కారం చేయకుంటే ఆటోమేటిక్ గా దరఖాస్తు ఆమోదం పొందుతుందని వివరించారు. ఒకవేళ తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చని వారు 60 రోజులో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని 60 రోజుల గడువు కలెక్టర్ కు ఉంటుందన్నారు. అదేవిధంగా తప్పు చేసిన అధికారి పై చర్యలు తీసుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని, భూ రికార్డులు పక్కగా భద్రపరచడం జరుగుతుందన్నారు. చట్టం అనేది అందరికీ సమానమని, ఇంతకు ముందు ధరణి చట్టాన్ని అడ్డం పెట్టుకొని భూ ఆక్రమణలు జరిగాయని, వాటన్నింటిని భూ భారతి చట్టం ద్వారా సరిచేసి ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నంబావి, పానగల్ లో జరిగిన భూ కబ్జాలను తిరిగి ప్రభుత్వ భూమిగా గుర్తించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉందన్నారు. వరి కొనుగోలు పై మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను తేమ శాతం చూసి సరిగ్గా ఉంటే వెంటనే తూకం చేసుకొని అక్కడే రసీదు ఇచ్చేయాలని అంతేతప్ప రైతు మిల్లుకు పోవాల్సిన అవసరం లేదన్నారు. తూకం చేసి రసీదు ఇచ్చాక ఒక్క గ్రాము తక్కువ అని చెప్పడానికి వీలు లేదని తెలిపారు. ఒకవేళ అలా జరగకుండా రైతు మిల్లుకు వెళ్లాలి, తరుగు తీయడం వంటివి చేస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు నిజాయితీగా అత్యంత పేదవారినే గుర్తించి అర్హులైన వారు పేర్లు సిఫారసు చేయాలని సూచించారు. సామాజిక అంశాలపై మంత్రి మాట్లాడుతూ పేదలు అనవసరంగా ఆర్భాటాలకు వెళ్లి అప్పుల బారిన కురుకుపోతున్నారని అన్నారు. పిల్లలకు ప్రైవేట్ విద్య, ప్రైవేట్ వైద్యంతో పాటు ప్రతి చిన్న దానికి ఫంక్షన్లు సంబరాలు చేస్తూ అప్పుల పాలవుతున్నారని ఈ మంచి పద్ధతి కాదని సూచించారు. నాణ్యమైన విద్య కొరకు రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉపాధ్యాయుల నియామకం చేపట్టిందని, తనవంతుగా వచ్చే నిధులను సైతం విద్యా వ్యవస్థలకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి డబ్బులు ఆదా చేయాలని సూచించారు. అనవసర ఆర్భాటాలకు వెళ్ళవద్దని సూచించారు.

ఆరోగ్యం కాపాడుకోవటానికి ప్రతిరోజూ నడక, వ్యాయామం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ఏ చట్టం తీసుకువచ్చిన చట్టం పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని అందుకే కొత్తగా వచ్చిన భూ భారతి ఆర్. ఒ.ఆర్. చట్టం పై మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి వ్యక్తికి భూమితో సంబంధం ఉంటుందని ఏదో ఒక సమయంలో అవసరం వస్తుందన్నారు. అంత ముఖ్యమైన భూమి, భూ చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. సమస్యలు వచ్చి న్యాయ వ్యవస్థకు వెళ్ళాక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అనిచెప్పడానికి వీలు లేదన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాస్ పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రించడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ లో లేదా మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీఓ స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పాస్ పుస్తకం తో పాటు ప్రతి భూకమతానికి ఒక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేసే అవకాశం భూ భారతి చట్టంలో అవకాశం ఉందన్నారు. ఇతరుల భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాట్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమి అన్యాయంగా మ్యుటేషన్ చేయించుకుంటే ఇంతకు ముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూ భారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూ భారతి చట్టం పై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. అంతకు ముందు భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. డి.సి.సి.సి.బి జిల్లా అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ సైతం చట్టం గురించి ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నిధులు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మంత్రిని కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇంచార్జ్ యాదయ్య, డిఆర్ డి ఓ పిడి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీఓ, మాజీ మండల ప్రజా ప్రతినిధులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

ఒకప్పుడు ఉన్న భూ చట్టంలో పహాని ఉండేదని అందులో భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఉండేది

ధరణి వచ్చాక పాస్ పుస్తకంలో కేవలం భూ యజమాని పేరు తప్ప ఖాస్తుకు సంబంధించిన సమాచారం లేదు

జరిగిన తప్పులకు అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతిలో కల్పించారు

రైతు తహసీల్దారుకు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుంది

ఒకవేళ తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చు,60 రోజులో పరిష్కరించాల్సి ఉంటుంది

ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, 60 రోజుల గడువు కలెక్టర్ కు ఉంటుంది

ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని 60 రోజుల గడువు కలెక్టర్ కు ఉంటుంది

తప్పు చేసిన అధికారి పై చర్యలు తీసుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగింది

భూ రికార్డులు పక్కగా భద్రపరచడం జరుగుతుంది

భూ భారతి చట్టం ద్వారా సరిచేసి ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉంది

చిన్నంబావి, పానగల్ లో జరిగిన భూ కబ్జాలను తిరిగి ప్రభుత్వ భూమిగా గుర్తించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉంది

తనవంతుగా వచ్చే నిధులను సైతం విద్యా వ్యవస్థలకు ఖర్చు చేస్తా

ఆరోగ్యం కాపాడుకోవటానికి ప్రతిరోజూ నడక, వ్యాయామం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వం కొత్తగా ఏ చట్టం తీసుకువచ్చిన చట్టం పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంటుంది

భూ భారతి ఆర్. ఒ.ఆర్. చట్టం పై మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ప్రతి వ్యక్తికి భూమితో సంబంధం ఉంటుందని ఏదో ఒక సమయంలో అవసరం వస్తుంది, రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను తేమ శాతం చూసి సరిగ్గా ఉంటే వెంటనే తూకం చేసుకొని అక్కడే రసీదు ఇచ్చేయాలి, రైతు మిల్లుకు పోవాల్సిన అవసరం లేదు

# అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

## హర్షం వ్యక్తం చేసిన అంగన్వాడి ఉపాధ్యాయులు



**వీపనగండ్ల, మే 4 నవభూమి-** తెలంగాణ ప్రభుత్వం ఎండ తీవ్రత దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలకు మే నెల 30 రోజులు వేసవి సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రభుత్వ సెలవులు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క సెలవులు ప్రకటించడం పైన కృతజ్ఞతలు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి. మురళి ప్రభుత్వ సెలవులు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుగుణ బాయ్, డి సువర్ణ, కమల, ఎల్లమ్మ, మహేశ్వరి, ఆయా గ్రామాల అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్టియూసి ఆవిర్భావ దినోత్సవం



**రామకృష్ణాపూర్-నవభూమి-** ఐఎన్ టియూసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక యూనియన్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్ టీయూసి యూనియన్ నాయకులు తేజావత్ రాంబాబు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బుచ్చయ్య యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల శ్రేయస్సుకు అనుక్షణం పనిచేస్తూ ఎన్నో హక్కులను సాధించి ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉండేది ఐఎన్టీయూసీ యూనియన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రెటరీ బత్తుల వేణు, సిహెచ్ పి ఫిట్ సెక్రటరీ రాములు, సివిల్ ఫిట్ సెక్రటరీ గుర్రం శ్రీనివాస్, కాసర్ల ప్రకాష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ -అభినందించిన ఏసీపీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 2024-2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు వావిలాల సాయి 558/600, బోడకుంట వర్ష 553/600 సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ శనివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవిప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రాజా రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# వీక్లీ పరేడ్‌తో పోలీసు సిబ్బందికి మానసిక దుగ్మతలు,శారీరక దారుఢ్యం మెరుగు

- యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం
- ఫిట్నెస్‌ను అనునిత్యం కాపాడుకోవాలి
- వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలి
- క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి మే 03(నవభూమి ప్రతినిధి):** శనివారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు సాయుధ దళ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఆద్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ ల సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, హెూంగార్డ్ సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, నిర్వహించారు. ఈ పరేడ్ కి ముఖ్య అతిదిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం సిబ్బంది పరేడ్ లో ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్రిల్, పరిశీలించి పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుందని అన్నారు. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమున్నా పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకి, తెలంగాణ పోలీసుశాఖకి మంచి పేరు తీసుకురావాలన్నారు.

సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరం ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు. క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, సిసిఎస్ ఎస్సై జయన్న, ఏహెచ్ టి యు ఎస్సై అంజద్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్, శిక్షణ ఎస్సైలు, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులము, మన కుటుంబం పోలీసు కుటుంబం

జిల్లాలో ఉన్న పోలీసు సిబ్బంది, హెూంగార్డు సిబ్బందికి పరేడ్ నిర్వహించి

క్షేత్రస్థాయిలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎస్పీ

పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ

వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం

మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది

ఇతర సమస్యలు ఏమున్నా పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుంది

క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలి

వనపర్తి జిల్లాకి, తెలంగాణ పోలీసుశాఖకి మంచి పేరు తీసుకురావాలి

ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి

రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలి









# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

- సహాయం చేయడం వల్ల కలిగే ఆనందం మరే పనిలో కనిపించదు- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి

**రామగిరి, మే 03 నవభూమి న్యూస్:** అర్జీ త్రి ఏరియాలోని ఓసిపి టు లో పనిచేస్తున్న కోరండ్ల లింగా రెడ్డి లత దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి శనివారం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మేము చేస్తున కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ,ప్రతికల ద్వారా చూసి స్పందించిడం జరిగింది. వీరి కుటుంబ పరిస్థితిని చిట్టంపల్లి మహేష్ ద్వారా లయన్స్ క్లబ్ టీంకి చెప్పగానే స్పందించి సహాయం చేసిన కోరండ్ల లత లింగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అలాగే సహాయం చేయడం వల్ల కలిగే



ఆనందం మరే పనిలో కనిపించదు కాబట్టి ప్రతి ఒక్కరు తోచినంత సహాయం చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మురి శ్రీనివాస్, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, చిట్టంపల్లి మహేష్, కొట్టే స్వామి, కంది మహేష్ పాల్గొన్నారు.

# తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి: ఎంపీడీవో శ్రీనివాసరావు



**వీపనగండ్ల, మే 4 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు హార్టికల్చర్ తోటల పెంపకానికి 2025-2026 సంవత్సరానికాను దరఖాస్తు చేసుకోవాలని పత్రికా విలేకరుల సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా మామిడి, కొబ్బరి, బత్తాయి, నిమ్మ, దానిమ్మ, ఆయిల్ ఫామ్, డ్రాగన్ ఫ్రూట్, మునగ తోటల పెంపకం కోసం పథకం ద్వారా 100% సబ్సిడీ రైతులకు ఇస్తారని అన్నారు. ఈ పథకం అర్హత పొందడానికి రైతులకు భార్యాభర్తలకు ఇద్దరికీ కలిపి నీటి వసతి తో కూడిన 5 ఎకరాల లోపు భూమి ఉండాలని తెలిపారు. తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు పత్రం, ఉపాధి హామీ పథకం కార్డు, భార్యాభర్త ఆధార్ కార్డు, ఆర్ ఓ ఆర్ వన్ బి, రైతు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గ్రామపంచాయతీ కార్యదర్శి ఇవ్వాలని ఎంపీడీవో తెలిపారు

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పాపన్నపేట, నవభూమి:** ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు గ్రామానికి చెందిన బోడ యాదయ్య (48) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొంత కాలంగా మద్యానికి బానిసగా మారాడు.మద్యం మత్తులో ఇంట్లో గొడవ పడేవాడు.జీవితం పై విరక్తి చెందిన యాదయ్య శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని ఎస్సై పేర్కొన్నారు

# రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా మురళి



**రామగిరి, మే 03 నవభూమి న్యూస్:** సెంటినరీ కాలనీలోని రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా కొత్తారా మురళి శనివారం విధులలో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ ఆశిష్ నాగపూర్ బ్యాంకుకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో వైజాగ్ నుండి మురళి బదిలీపై వచ్చారు.

# పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చు

**ఖమ్మం/ రఘునాథపాలెం, నవభూమి, మే 2:** పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం సూర్య తండాలో గురువారం నాటి అకాల వర్షం, తీవ్రమైన గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ, ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు

# లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు





**వీపనగండ్ల, మే 4 నవభూమి-** వీపనగండ్ల మండల సంగినేనిపల్లి గ్రామంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,,, పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహిస్తుందని అన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సంగినేనిపల్లి గ్రామానికి చెందిన ఎం కురుమయ్య 38000/- కత్తి రాజేశ్వరి 35 వేలు, సగనముని శ్రీరామ్ 22500/- అల్లే నారాయణ 32,500/- సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్నారు. పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మౌలాలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి, ధనుంజయుడు, మీసాల మోహన్, వడ్డే నాగరాజు, శ్యామ్ సుందర్ రెడ్డి, మీసాల కురుమయ్య, పి.మోహన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిన ఘనత ఐఎన్టియుసిది

### పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్



**రామగిరి, మే 03 నవభూమి న్యూస్:** కార్మికుల పక్షాన పోరాడుతూ ఎన్నో హక్కులు సాధించిన ఘనత మన ఐఎన్టియుసిది అని ఆర్జి -3 డివిజన్ ఓసిపి-2 ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్ అన్నారు. శనివారం ఐఎన్టియుసి 78 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఓసిపి 2 లో ఐఎన్టియుసి జెండా ఎగరవేయడం జరిగింది. సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యపై 78 సంవత్సరాలుగా నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ ఎన్నో హక్కులు సాధించిన ఘనత మన ఐఎన్టియుసిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కెన్ చారి, సెంట్రల్ కమిటీ నాయకులు, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజ్ కుమార్, భిక్షా నాయక్, ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రెటరీ సందెల కుమార్, సేఫ్టీ కమిటీ మెంబర్ మండల రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు బుచ్చన్న,సంపత్, గిరవేణి కొమరయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్, బుద్దే సదానందం, తిరుపతి రెడ్డి, వర్క్ షాప్ ఇన్ చార్జెస్ వెంకన్న యాదవ్, అంజన్న, బత్తుల శంకర్, కందునూరి శ్రీనివాస్, భాస్కర్, అరుణ్ మరియు తదితర నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రోడ్డు ప్రమాదంలో కాకర్లపల్లి వాసి హేమంత్ కర్ణాటకలో మృతి



**సత్తుపల్లి, నవభూమి, మే 3 :** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరిమి శ్రీనివాసరావు, శ్రీలత దంపతుల కుమారుడు పరిమి హేమంత్ (24) కర్ణాటకలో గల చిందాసి మండలంలో ఓ ప్రైవేట్ కంపెనీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్క గా నొఒక్క కుమారుడు, చేతికి అంది వచ్చిన తరుణంలో మరణించడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొంది. మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు ఉప్పకూలిపోయారు. కాకర్లపల్లి గ్రామం అంతా విషాదఛాయలు కమ్ముకున్నాయి. అందరికీ సుపరిచితుడైన శ్రీనివాస్ రావు ఇంట్లో మరణ వార్త తెలియగానే గ్రామంలో ఉన్న అందరూ ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. కుటుంబసభ్యులు కర్ణాటక చేరుకొని మృతదేహాన్ని కాకర్లపల్లికి తీసుకువచ్చారు

# మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా

### ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం క్రైం, నవభూమి, మే 3:** మైనర్లకు వాహనాల ఇచ్చినందుకు ఏడుగురు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడగా వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచామన్నారు. 4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి బి. నాగలక్ష్మి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల ఐదు వందల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు

# తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మంనగరం, నవభూమి, మే3:** తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు కలిసి విస్తృత పర్యటన చేశారు. తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామ మాజీ సర్పంచ్ బోడా మంచ నాయక్ తండ్రి కొన్ని రోజుల క్రితం మరణించగా, వారి ఇంట్లో చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఇస్లావత్ తండా లో ఇస్లావత్ కిషన్ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల కృష్ణ, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, నాయకులు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు బోడా రవి తదితరులు పాల్గొన్నారు



